PUBLISHED SIMULTANEOUSLY FROM MADRASS VIJAYAWADA

ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

13-7-'74

సంపుటం 61
సంచిక 101
పుటలు: 4
వెల: 18 పైసలు
ప్రదేశాలవద్దా 25 పైసలు

ఏజంట్లకు! ఇంటా బయటా పెరుగండి!
టూరింగు వార్తలు
ఆదాయపన్నులు, సుంకాలు, యూనియన్లు, అమ్మకపు పన్ను వల్లనూ [illegible] అందరికీ టూరింగు వార్తలు ఇవ్వగల మాసపత్రిక.
సాలుసందా రు. 15 [illegible] నమూనా రు. 1-50
టూరింగు వార్తలు,
కొత్త పేట, విజయవాడ-1.

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
అల్లోపతీకు సరిమైనది.
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మద్రాసు-17

శాంతిప్రయోజనాలకు అణుపరీక్షలను క్రమబద్ధంచెయ్యడానికికృషి: జయపాల్ వెల్లడి

అక్కరాజ్యసమితి న్యూయార్క్, జులై 12: శాంతి అభివృద్ధికరమైన అణుశక్తి పరీక్షలను క్రమబద్ధం చెయ్యడానికి ఒక ఉపబంధాన్ని రూపొందించేందుకు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కృషిచేస్తున్నట్లు ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జయపాల్ నిన్న యిక్కడ వెల్లడించారు.

"ఈ ఒప్పందం చాలా త్వరగా జరిగేటి అంత నుంచేది. ఈ వ్యవహారంలో ముందుకు పోవడానికి ఇదే సత్యమార్గమని అనుకొంటాను" అని ఆయన అన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుర్ట్ వాల్డ్‌హీమ్‌కు శ్రీ జయపాల్ తన వియోగక్షమ తాలను అందజేసినయినాదలు సమితి పత్రికలకు కబ్బంలో మొదటిసారి గోప్యజలపులూ పై విధంగా అన్నారు.

శాంతి అక్షయంలో భారత్ జరిపిన అణుశక్తి పరీక్ష గురించిన, హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా పరిరక్షించవలసిన ఆవశ్యకత గురించి ఆయన మాట్లాడారు.

జపాన్, పాకిస్తాన్‌ల విమర్శలకు భారత్ జవాబు

అణుశక్తి పరీక్షల విషయంలో ఎదురు భారత్‌పట్ల విచక్షణతో మాట్లాడేవా భారత్ తెక్కచేయబోదని నిన్న జపాన్ ఐక్యరాజ్య సమితిని చెందిన నిరాయుధీకరణ సంఘ సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ బ్రజేష్ మిశ్రా స్పష్టంచేశారు.

భారత అణుశక్తి కార్యక్రమం లక్ష్యం శాంతి సౌభాగ్యమేనని చెప్పి ఒప్పించడానికి సిద్ధంగావుందని ఆయన్నప్పటికీ కొన్నిదేశాల ఆందోళన చెందుతున్నట్లు సమితిలో మాటా డబుతున్నారు. భారత్ ఈ విషయం పట్టించుకోబోదని శ్రీ మిశ్రా అన్నారు.

ఇంతకు ముందు జపాన్ ప్రతినిధి శ్రీ విసీ బోలో ప్రసంగిస్తూ స్థైనికప్రయోజనం వుండని అణుశక్తి, సాధనగా అంటూ వుండబోదన్నారు. అణుశక్తి పరీక్ష అయినా అంతర్జాతీయ యాజమాన్యం క్రింద జరగాలన్నారు.

తర్వాత పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ నియాజుద్దీన్ నాయక్ ప్రసంగిస్తూ భారత్ అణుశక్తి పరీక్ష జరపడంతో అణుశక్తి సంపాదించుగల వ్యక్తులు దాదాపు పొదివున్న రాజ్యాలు కూడా ఇక అణ్వస్త్ర నిర్మాణంపై పోటీపడగల పరిస్థితి ఏర్పడిందన్నారు. అణ్వస్త్రాలు లేని రాజ్యాల భద్రత గురించి భద్రతామండలిలో జరగాలన్నారు. శాంతి కార్యాలకై జరిగే అణుశక్తి పరిశోధనపై, ఉత్పత్తిపై ఎలాంటి అంతర్జాతీయ రక్షణలు వుండాలన్నారు.

అణ్వస్త్రాలలేని రాజ్యాల భద్రత తన పక్షిష్టం చెయ్యాలని కోరుతూ కొలంబో వ్యూహంలో ఇటీవల ఇస్లామిక్ రాజ్యాలసభ చేసిన తీర్మాన పాఠాన్ని ఈ సమావేశానికి ప్రవేశపెట్టారు.

భారత ప్రతినిధి మిశ్రా శ్రీ నాయక్‌పై సంబోధిస్తూ ప్రసంగంలో ముస్లిం జనాభా అధికంగావున్న దేశాలలో నూడావని ఆయన భారత్ కౌలాలంపూర్ సభలో పాల్గొనలేదని పాల్గొని వున్నట్లయితే కొందరి ఆందోళన అక్కడ తగ్గి జవాబు యిచ్చివుండేదన్నారు.

భారత్‌ను ఇంతగా విమర్శిస్తున్న పాకిస్తాన్ అణ్వస్త్ర పరీక్ష నిషేధ సాధక ఒప్పందంలో ఎందుకు చేరలేదు? భారత్ తర్వాత కొన్ని రాజ్యాలు అణ్వస్త్ర పరీక్షలు జరిపితే పాకిస్తాన్ పైతని చెప్పలేదేమి? అని శ్రీ మిశ్రా ప్రశ్నించారు.

భారత్ గురికావ అణు అని పాకిస్తాన్ అంటే అటువంటి విషక్షణ నాకుగలదు భారత్ పట్టించుకో బోదన్నారు.

ఏ దేశపరి అణ్వస్త్ర పరీక్ష జరపడం దక్షిణపు జపాన్, అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందంలో చేరలేదన్న కారణం తనకు తెలుసునని కూడా శ్రీ మిశ్రా వ్యాఖ్యానించారు.



"ఏనిమిదయింది యింకా లేవలేవిటీ?"

"అబ్బ ఉండవే మాంచి కలవస్తేస్తూ, చక్కగా సబ్బుతో స్నానం చేసినట్టు!"

రాష్ట్రపతి ఎన్నికకు అభ్యర్థి: ప్రతిపక్షాల సందిగ్ధావస్థ

న్యూఢిల్లీ, జులై 12: రాష్ట్రపతి పదవిలో పోటీ చేయడానికి తమంతా కటిపి ఒక అభ్యర్థిని నిలబెట్టే విషయంలో ప్రతిపక్షాలు సంధిగ్ధావస్థలో పడినట్లు, మొదట్లో శ్రీ వి.వి. గిరిని మళ్లీ నిలబెట్టాలన్న అంశాలే సమ్యూనిస్టు పార్టీ ఇంకా పదివిరగ తీసుకోలేదు. కాని, కాంగ్రెసు, ధాలమబట్టి చూస్తే చివరకు కమ్యూనిస్టు పార్టీ శ్రీ అహ్మద్ అభ్యర్థిత్వానికి మద్దతు నిస్తుందని కాంగ్రెసు వర్గాలవారు భావిస్తున్నారు.

కొంతమంది ప్రతిపక్షసభ్యులు రాష్ట్రపతి ఎన్నికలో తాము ఏటూ పోటు చేయకుండా తటస్థంగా వుండాలనుకుంటున్నారు. కాని వారి కొచ్చిన ఇబ్బంది ఏమిటంటే పోటీ అంటూ జరగకపోతే తటస్థంగా వుండిపోవడం అనేది వుండదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి సంబంధించిన ప్రస్తుత 'తమాషాకు' నిరసనగా అన్ని పార్టీలు తాము రాష్ట్రపతి నిర్వహిస్తున్నట్టు ప్రకటించాలని కొంతమంది మార్క్సిస్టు సభ్యులు సూచిస్తున్నట్లు తెలుస్తున్నది. కాని ఇతర ప్రతిపక్షాలకిది ఇష్టంలేదు.

కమ్యూనిస్టేతరపార్టీలు విడిగాకాని సమిష్టిగా కాని ఒక అభ్యర్థిని నిలబెట్టలేకపోతే శ్రీ అహ్మద్ పోటీలేకుండా ఎన్నికయ్యే అవకాశం వుంటుంది.

యాతలూరు పంచాయతీ నూతన సర్పంచ్

పెరికటగిరి, జులై 11: యాతలూరు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా శ్రీ తంగాల వెంకట సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు.

ఇదివరకు వుండిన సర్పంచ్‌చేత అవిశ్వాస తీర్మానంతో పదవినుండి తొలగించి వున్నారు. (స్వ.వ.)

నూనెఅన్వేషణకుధనాభావం అడ్డురాదు: బారువాహోమీ

న్యూఢిల్లీ, జులై 12: విధుల కొరత కారణంగా దేశంలో నూనె అన్వేషణ కార్యక్రమానికి ఎటువంటి అవరోధం కలుగదని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బారువా నిన్న సోమవారం ఇచ్చారు.

ఆయన తన మంత్రిత్వశాఖకు సంబంధించిన సలహా సంప్రతింపుల సంఘ సమావేశంలో మాట్లాడుతూ నూనె అన్వేషణను విస్తృతపరచడానికి వీలుగా నూనె, ఖనిజనూనె సంఘానికి తగినంతగా నిధులు లభించేట్లు ప్రభుత్వం చూస్తుందని చెప్పారు.

సంఘం నిధుల విషయంలో స్వావలంబనను సాధించేట్లు చేయడానికి ప్రభుత్వం తన శక్త్యానుసారం కృషిచేస్తుందని, సంఘానికి తన కార్యక్రమాలను అమలు పరచడానికి చాలినంత నిధులు ఉండేట్లుగా చర్యలు కూడా అయినట్టు ఆయన తెలియజేశారు.

దేశంలో పెట్రోలియం ధరలు ఒక్కొక్క చోట ఒక్కొక్కధర చొప్పున ఉన్నాయని పలువురు సభ్యులు తెల్పగా కొత్త నూనె ధరల సంఘం ప్రస్తుతం ధరల నిర్ణయ పద్ధతిని పరిశీలిస్తున్నదని, దేశమంతటా పెట్రోలియం ఉత్పత్తులకు ఒకే ధరను నిర్ణయించడం ఎంతవరకు సాధ్యమో సదరు సంఘం సిఫార్సులు చేస్తుందని మంత్రి చెప్పారు. సంఘం తన తాత్కాలిక నివేదికను ఈ ఏడాది ఆఖరుకు సమర్పించవచ్చునని ఆయన తెల్పారు.

ఎరువుల పంపిణీ విషయమై ఎరువుల విక్రయంలో సహకార సంఘాలు, ప్రభుత్వ పంపిణీ ఏజెన్సీల వాటాను క్రమేపీ పెంచుతూ రావడమే ప్రభుత్వ విధానమని ఆయన వివరించారు.

కుటుంబనియంత్రణకు సరళమైన కొత్త విధానం

న్యూఢిల్లీ, జులై 12: కొత్తగా ఏర్పాటు యబడిన కుటుంబ నియంత్రణ కమ్యూనిటీ బోర్డు నిన్న ఇక్కడ మొదటిసారి సమావేశమై కుటుంబనియంత్రణ కార్యక్రమం క్రిందికి ప్రజలలో అన్ని వర్గాలవారిని తీసుకురావడానికి అధికారులకు వీలు కలిగించేటటువంటి సరళమైన, కార్యక్రమాన్ని రూపొందించడానికి నిశ్చయించింది.

కుటుంబనియంత్రణ కార్యక్రమంలో పేదలు, వెనుకబడినతెగలు, తదితర సంస్థల భాగస్వామ్యాన్ని గురించి సవిస్తరమైన పరిశీలనకు సూచనలివ్వడానికి కూడా బోర్డు నిశ్చయించింది.

ఈ పరిశీలన వెలుగులో పూర్తి చేయబడుతుంది. తర్వాత బోర్డు నుండి సమావేశమై ఈ విషయమై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటుంది.

సమావేశానంతరం ఆరోగ్య, కుటుంబ నియంత్రణలమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, కమ్యూనికేషను పరిశోధనా విధానం, కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో సంచాయతీ వ్యవస్థ పాల్గొనడం, విరోధ ప్రచారోద్యమం ముమ్మరం చేసిముది విషయాలను బోర్డు చర్చించిందని చెప్పారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని తగు విధంగా మార్పు చేయవలసిఉన్నదని, ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య పోషకాహార కార్యక్రమాలతో జోడించాలని, ఇది అనేక ప్రభుత్వ శాఖలు, ప్రజలు పాల్గొనే ఒక ఉద్యమంగా తయారు కావాలని ఆయన తెల్పారు.

ప్రద్యాధారాలు బాగా పరిమితంగా ఉన్నందువల్ల, ప్రస్తుతం కుటుంబ నియంత్రణ, మరి రియూ, బోదవ్యాధి నిర్మూలన కార్యక్రమాలలో వేర్వేరుగా పని చేస్తున్న కార్యకర్తలను ఒకటిగా కలిపి బహుళార్థ కార్యకర్తలను తయారుచేసే పద్ధతిని రూపొందించడం అవసరమని, ఇందుకు ప్రతి రాష్ట్రంలో ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయబడుతున్నదని, మొదటి ఇట్టుకు వచ్చే ఏడాది మధ్యకల్లా శిక్షణ పూర్తవుతుందని మంత్రి తెలియజేశారు.

చిత్తూరు జిల్లాలో మంచినీటి కొరత: కలెక్టరు వివరణ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, జులై 11: చిత్తూరుజిల్లాలో తరుపతినగరం కొన్నిచోట్ల మంచినీటి సమస్య తీవ్రమవుతుందని జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎస్. రాజాజీ చెప్పారు.

జిల్లాలో బురుకు కరిస్తులను గురించి విలేఖరులకు వివరిస్తూ, యిటీవల పడిన వర్షాలవల్ల మంచినీటిసమస్య పరిష్కారం కాదని, యీ వర్షాలు గడ్డి మొలవడానికి మాత్రమే తోడ్పడతాయని ఆయన అన్నారు.

ప్రస్తుతం కాళహస్తి, సత్యవేడులలో మంచి చేస్తున్న రెండు రిగ్గులకు తోడు మరొక రిగ్గును యిటీవల తెప్పించామని, దీనిని మొదట కుప్పంలో ఉపయోగించుకుని తరువాత జిల్లాలోని యితర ప్రాంతాలకు పంపుతామని కలెక్టరు చెప్పారు.

రేపటినుండి నీరుపూల పంపిణీకి సంబంధించిన కార్డులు యింకా అచ్చు అవుతూ వున్నాయని, అవి అచ్చయిన తరువాత వాటిని యీనెల 15 నుండి రైతులకు పంపిణీ చేస్తామన్నారు.

చిత్తూరుజిల్లాకు కొన్ని పెద్ద పరిశ్రమలను స్థాపించేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నామని, వేలిగుంట సమీపంలో చక్కెర ఫ్యాక్టరీ స్థలాన్ని సందర్శించామని, ఫ్యాక్టరీని ఎక్కడ నెలకొల్పాలనే విషయాన్ని గురించి చర్చించేందుకు ఆగస్టు మొదటివారంలో సమావేశం ఏర్పాటు చేయబడుతుందని, యీ ఫ్యాక్టరీ స్థాపనకుగాను యింకా రు. 17 లక్షల సేకరించవలసి వుందని, పారిశ్రామిక పెట్టుబడి సంస్థనుండి ఋణాన్ని కోరడం జరుగుతుందని కలెక్టరు చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీ యంత్రాలకు, నాటిని అమర్చేందుకు సమారు రు. 5 కోట్లు ఖర్చవుతుందని భావించబడుతున్నదన్నారు.

కుప్పంలో గ్రామ నిర్మాణ వాణిజ్యకలాశాలను చేబట్టడంకోసం కోయంతూ గ్రామ నిర్మాణ మండలి అధ్యక్షుడు శ్రీ స్వామినాథన్‌కు ఉత్తరం వ్రాశామని కలెక్టరు చెప్పారు

దొంగనిల్వలు, దాపుడు ధనం వెలికి తీయడానికి జాతీయ విద్యార్థి సంఘం ఉద్యమం

నాగపూర్, జులై 12: "జాంబవాయి నగర అక్రమ నిల్వదారులార్లా! జాగ్రత్త!!" అని భారత జాతీయ విద్యార్థి సంఘం కన్వీనరు శ్రీ రంగరాజన్ కుమారమంగళం నేడిక హెచ్చరిక చేశారు.

వచ్చే సోమవారంనుంచి సంఘ రాష్ట్రశాఖల ఆధ్వర్యంలో నిరోధ సప్తాహం జరిపి పన్నట్లు కూడా ఆయన ప్రకటించారు.

శ్రీ కుమారమంగళం ఏలేశ్వరులతో ముచ్చటిస్తూ తమ కార్యకర్తలచేత్తి సమీప రాష్ట్రాలలోని బడా అక్రమ నిల్వదారుల పేరు జాబితా వుందని, వారి పిడ్డంగులలో ఒకటి రెండింటిపై దాడి జరిపి వాటిని గోడౌనులుగా మార్చబోతున్నామని అన్నారు.

అమ్మకాల తాలూకు సొమ్మును ఆ వ్యాపారస్థులకే యిచ్చివేస్తామని ఆయన వివరించారు.

జులై 29 నుంచి ఆగస్టు 4 వ తేదీ వరకు జరిగే పౌరకార్యాల సప్తాహం జరుపబోతున్నామని శ్రీ కుమారమంగళం తెలియజేశారు.

నేటి అక్రమ పద్ధతులన్నింటికీ మూల కారణం గుప్తధనమని కొందరు కాంగ్రెస్ మంత్రులవద్ద నాయకులవద్ద దాపుడు ధనం మూలుగుతున్నదని ఆయన అన్నారు. సమీపా ఉద్యమాలద్వారా దుర్నీతి మూలాన్ని కొట్టవలసివున్నారు.

తమ సంఘం దేశమంతటా ఉద్యమాన్ని నిర్వహించ బోతున్నదన్నారు. అక్రమ నిల్వల నిరోధ సప్తాహం తర్వాత దాపుడు ధన నిరోధ వారోత్సవం, ఆపిమ్మట ఉద్యోగ సప్తాహం నిర్వహించ బోతున్నామన్నారు.

ఉద్యోగ సప్తాహం సందర్భంగా ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని, హోంమంత్రిని ఘెరావోచేసి ఉద్యోగం లక్ష్యంగా సప్తాహ విద్యావిధానాన్ని మార్చవలసిందని కోరబోతున్నామన్నారు.

జులై 29 నుంచి ఆగస్టు 4 వ తేదీ వరకు జరిగే పౌకర్యాల సప్తాహం జరుపబోతున్నామని శ్రీ కుమారమంగళం తెలియజేశారు.

జిల్లా మునసబుగా శ్రీమతి రాజన్ నియామకం

నెల్లూరు, జులై 11: స్థానికవ్యాపారి, మా జీ శాసనసభ్యుడు శ్రీ టి. సీ. రాజన్ భార్య శ్రీమతి భద్రాంబరాజన్‌ను ప్రభుత్వం జిల్లా మునసబుగా నియమించింది.

ఈమె పైనూరు స్త్రీవిద్యాలయంనుండి బి. ఎ., బి. ఇడి. బి. ఎల్. డిగ్రీలు పుచ్చుకున్నారు. జెంగుళూరు స్థైకోర్టులో కొన్నాళ్ళు న్యాయవాదిగా పనిచేసి వున్నారు.

ఈమె స్థానిక దుర్గాబాయి సమితి సంఘం వ్యవస్థాపకురాలు కూడా. రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షులుగా ఆంధ్రోద్యమంలో పాల్గొన్నారు.

స్థానిక న్యాయవాదులసంఘం వారు నిందుచేసి శ్రీమతి రాజన్‌కు 'గౌను, బహూకరించారు.

సహకార విక్రయ సంఘాల్లో అవినీతి నివారణకు చర్యలు: ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 12: జిల్లా సహకార విక్రయ సంఘాలలో అవినీతి, నిధుల దుర్వినియోగాలను నివారించి, ఆ సంస్థలను ప్రక్షాళనం చేయడానికి ప్రభుత్వం సంకల్పించినట్లు, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ ఉదయం శాసనసభలో పేర్కొన్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ (క) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బోక్యం చేసుకొని జిల్లా సహకార విక్రయ సంఘాలలో నిధుల దుర్వినియోగానికి బాధ్యులైనవారిని ప్రాసిక్యూషన్ చేసేందుకు ప్రత్యేక పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

నిధులు దుర్వినియోగంచేసే వారిని అంతరంగిక భద్రతాచట్టం క్రింద చర్యలు తీసుకోవాలని శ్రీ ఎ. శ్రీరాములు సూచించగా క్రిమినల్ ప్రొసీజర్‌ద్వారా చర్య తీసుకోవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకుముందు ప్రధాన ప్రశ్నకు సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు సమాధానమిస్తూ, దిగువతి ఎరువుల పంపిణీ నిర్వహణలో ఈ సంఘాలకు ఎక్కువ నష్టాలు వచ్చినట్లు తెలిపారు. అధికారుల తనిఖీలో నష్టాలు వచ్చినట్లు తేలిందని మంత్రి చెప్పారు.

పశ్చిమ గోదావరిజిల్లా సహకార విక్రయ సంఘానికి 1971—72 లో 33 లక్షల నష్టం వచ్చిందని, తుఫాన్‌వల్ల అమోనియా నీట కొట్టుకొనిపోయినట్లు, శ్రీ ఆళ్ల హనుమంతరావు ఉపప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు.

ఉభయగోదావరి జిల్లాలలో 71—72 సంవత్సరంలో తుఫాన్ రాలేదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు తెలియజేశారు. దానిపై మంత్రి ఇదమిద్దంగా సమాధానం చెప్పకపోయేసరికి అది ప్రత్యేక తుఫాన్ అయివుంటుందని, బహుశా 33 లక్షల రూపాయలను కొట్టుకొనిపోవడానికి వచ్చిన ప్రత్యేక తుఫాన్ అని సభాపతి శ్రీ రంగారెడ్డి వలోప్రే పనిరారు.

ఆ జిల్లా సహకార విక్రయ సంఘానికి అప్పారావు ఎవరు అధ్యక్షులుగా వున్నారని శ్రీ హనుమంతరావు, శ్రీ వంకా సత్యనారాయణ ప్రశ్నలకు సమాధానం చుచ్చి మంత్రిని ప్రశ్నించారు. ఆ సమాచారం తమ వద్ద లేదని మంత్రి అన్నారు. అన్ని జిల్లాల సహకార విక్రయ సంఘాల కార్యనిర్వాహక వర్గాల జాబితాను తరువాత సభముందు వుంచవలసిందిగా మంత్రిని సభాపతి శ్రీ రంగారెడ్డి ఆదేశించారు.

మంత్రి కొన్ని ఉపప్రశ్నలకు ఇచ్చిన సమాధానాల ప్రకారం వివిధ జిల్లాల సహకార విక్రయ సంఘాలకు 1971—72 లో ఈ క్రింది విధంగా నష్టాలు వచ్చాయి.

శ్రీకాకుళం రు 1.3 లక్షలు, విశాఖ రు 18 లక్షలు, కృష్ణా రు 5 లక్షలు, గుంటూరు రు 25 లక్షలు, నెల్లూరు రు 4 లక్షలు, తూర్పు రు 14 రు లక్షలు., కడప రు 25 లక్షలు, అనంతపురం రు 79 వేలు, హైదరాబాద్‌నగర్ రు 34 లక్షలు, నల్గొండ రు 17 లక్షలు, ఖమ్మం రు 27 లక్షలు, కరీంనగర్‌కు రు 1.65 లక్షలు, వరంగల్ రు 24 లక్షలు, మెదక్ రు 36 లక్షలు, నిజామాబాద్ రు 85 వేలు, అదిలాబాద్ రు 12 లక్షలు, హైదరాబాద్ రు 1.7 లక్షలు, కర్నూలు రు 1.35 లక్షలు.

సహకార విక్రయ సంఘాల తీరుతెన్నులు చూస్తే సహకార ప్రయత్నమంటేనే అనవ్యాకలుసుతోందని, కేవలం మంచి పద్ధతులలో పెట్టడానికి ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ వి. కృష్ణ సూచించారు. ఆ సూచనను ముఖ్యమంత్రి తిరస్కరిస్తూ దుర్వినియోగం చేయబడిన సొమ్ము తిరిగి రాబట్టడానికి సకల చర్యలు తీసుకుంటామన్నారు.

యువతిని ఎత్తుకువెళ్లి చెరచిన 4 గురికి 3 ఏండ్లు కఠిన శిక్ష

(ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 12: బస్సు కోసం స్టాపింగు వద్ద వేచి వున్న 19 ఏండ్ల అమ్మాయిని మాయోపాయంతో నిర్జన ప్రదేశానికి తీసుకుపోయి దారుణంగా ఆమెను చెరచిన నలుగురు దుండగులకు మూడేసి సంవత్సరాల కఠినశిక్ష విధిస్తూ మెట్రోపాలిటన్ సెషన్సు జడ్జి శ్రీ కె. వెంకటరమణ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ వారు ఈ సంఘటన వివరాలు ఇలా తెలిపారు:

"నిరుడు అక్టోబరు 23 తేదీ రాత్రి 9—30 నిలకు ఆ అమ్మాయి నార్త్ లాలాగూడా బస్సు స్టాపువద్ద బస్సు కోసం నిలబడి వున్నది. ప్రకుదాసు, మహమ్మద్ అక్బర్, ఖవ్వల్ విఠల్, భాపాతి అనే నలుగురు వ్యక్తులు ఆమెను ఎత్తుకుపోయి చెరచడానికి పథకం వేసుకున్నారు. అక్బర్ మినహా మిగిలిన ముగ్గురూ ఆమెను చేరిచసాగారు. అక్బర్ మంచివాడుగా నటిస్తూ ఆమెను ఇంటి వద్ద దిగబెట్టుతానని మాట ఇచ్చాడు. నమ్మి అతని వెంట నడచింది. అలా నడుస్తూ ఆ ఇద్దరూ రాళ్ళు, బండలు వున్న నిర్జన ప్రదేశాన్ని చేరుకునేసరికి తతిమా ముగ్గురు దుండగులుకూడా ఎదురైనారు. నలుగురూ ఆమెను బలవంతాన ఎత్తుకు వెళ్లి చదునుగా వున్న ఒక పెద్ద బండపై దింపారు ఆ బండ తమ కామవాంఛ తీర్చుకున్నారు అప్పటికి రాత్రి ఒంటి గంటయింది. నిలువెల్లా దుడుతూ ఆమె కేకలు పెట్టగా గస్తీ తిరుగుతున్న ఒక పోలీసు బృందం పరుగున వచ్చి ఆమెను కాపాడింది. ఇద్దరు దుండగులను తరిమి పట్టుకున్నారు. తతిమా ఇద్దరిని మరో గస్తీ పోలీసు బృందం పట్టుకుంది."

సర్కిల్ ఇన్‌స్పెక్టరు సీ. నరసింహారెడ్డి ఈ కేసు దర్యాప్తు చేసి అభియోగపత్రం దాఖలు చేశారు.

ప్రాసిక్యూషన్ వారు సందేహానికి తావివ్వని విధంగా ముద్దాయిల నేరం నిరూపించగలిగారని జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు నలుగురికి శిక్షాస్మృతి సెక్షన్ 366 క్రింద మూడేండ్ల చొప్పున, సెక్షన్ 376 క్రింద ఏడాది చొప్పున కఠినశిక్ష విధించారు

అమెరికన్ల సహాయంతో త్వరలో నూనెరిగ్గుల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జులై 12: నూనె రిగ్గుల ఉత్పత్తి త్వరలో భారతదేశంలో ప్రారంభం కాగలదనుకుంటున్నారు. ఇందు నిమిత్తం పది, పదిహేను రోజులలో అమెరికా సంస్థతో సహాయ సహకారాలకు సంబంధించిన ఏర్పాటు పూర్తవుతాయి.

భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ తమ మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘ సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు.

నూనె ప్రత్యుకం రిగ్గుల ఉత్పత్తిని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ నిర్మిస్తుంది. రిగ్గులకు కావలసిన విద్యుత్ పరికరాలు ఈ కంపెనీయే ఉత్పత్తి చేస్తుంది.

దేశ అవసరాలను తీర్చడానికి మ్యూనింగా పశ్చిమ జర్మనీ దేశాలతో ఉత్పత్తి స్వయం విపరీతంగా పెరిగిపోయిన సరుకుల విషయంలో, భారత ఇంజనీరింగు పరిశ్రమ శక్తి సామర్థ్యాలను, ఉత్పత్తి శక్తిని వినియోగించుకునే అవకాశాలను పరిశీలించడానికి జరాసా సమితి, ఏప్రిలోనే భారత లాయి బారిద్వారా తమ మంత్రిత్వశాఖ జరిపిన కృషి ఫలితంగా నిర్మాణ సంస్థల సహకారాన్ని ప్రతినిధులతో కూడిన ఒక ఉన్నతస్థాయి ప్రతినిధిబృందం త్వరలో భారత్‌ను సందర్శించబోతున్నట్లు కూడా శ్రీ పాయ్ చెప్పారని తెలుస్తున్నది.

రైలు వాగన్ల నిర్మాణ పరిశ్రమముడి నుండి కొరత మున్నగు అనేక చిక్కులను ఎదుర్కొంటున్న దృష్ట్యా 3600 వాగన్ల సప్లయ్‌కి ఇదివరలో చేసుకున్న కంట్రాక్టును పూర్తి చేయలేకపోతున్నందువల్ల వాగన్ల సంఖ్యను 1300 కి తగ్గించుకోవాలని, ధరలను నిర్ణయించుకోవాలని యోచిస్తున్నామని పాయ్ తమ సమాధానంలో తెలిపారు.

ఫిలిప్స్‌లో లైసెన్సుతో యంత్రసరంజామా ఉత్పత్తి సంస్థను నెలకొల్పడానికి హిందూస్థాన్ మెషిన్ టూల్స్ ఆ దేశంతో సహాయ సహకారాల ఒప్పందం చేసుకున్నట్లు ఆయన ప్రకటించారు.

శ్రీ పాయ్ ఆస్సాం, పాంగిరి, ప్రాజెక్టులలో పనులు నిర్వహించి రావడానికి నిన్న రాత్రి బయల్దేరి వెళ్లారు.

విశాఖలో సీసం ఫ్యాక్టరీ

ఉదయపూర్, జులై 12: విశాఖపట్నంలో రు. 25 కోట్లు పెట్టుబడితో నెలకొల్పుతున్న తుత్తునాగం—సీసం ఫ్యాక్టరీ 1976లో ఉత్పత్తి ప్రారంభించగలదని హిందుస్థాన్ తుత్తునాగం సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ.ఎన్.జైనర్తి ఇక్కడచెప్పారు. దీనిలో సాలుకు 30వేల టన్నుల తుత్తునాగం, వెయ్యి టన్నుల సీసం ఉత్పత్తి అవుతుంది.

కరీంనగర్ జిల్లాలో దామ్మాకి దిగినవారిపైపోలీస్‌కాల్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 12: కరీంనగరం జిల్లా మల్లారెడ్డిపేటలో ఈ నెల 9 వ తేదీన దవుర్జన్యాలకు దిగిన గుంపుపై పోలీసులు కాల్పుగా ఇరువురు గాయపడ్డారు.

ఆ గ్రామస్థులకు బలదులంగంపల్లి గ్రామస్థులకు మధ్య కొట్లాట జరుగుతున్నదని తెలిపి పోలీసుబృందం ఒకటి అక్కడకు వెళ్లింది. లండలింగంపల్లి గ్రామస్థులు మొదట దాడి చేయబోగా పబ్—ఇన్ స్పెక్టరు కల్పించుకున్నారు. దానితో పోలీసులపై వారు కర్రలు, రాళ్లు, ప్రయోగించారు. పోలీసులు లేక కాల్పారు. గ్రామస్థులు వారిపై దూకి దవుర్జన్యం జరిపారు. పబ్—ఇన్‌స్పెక్టరు పుట్టపాకేకుండా నడిపోయాడు. ఆ యనను, గాయపడిన ఇద్దరు గ్రామస్థులను నిరిపిల్లి ఆసుపత్రిలో చేర్చారు. పోలీసు మూపరం రెండెంటు ఆ గ్రామానికివెళ్లి దర్యాప్తు ప్రారంభించారు.

యువతిపై అత్యాచారం

మద్రాసు, జులై 12: రద్దీఅనుకుంటే యువజన కాంగ్రెసు మహాసభ ఆగస్టు 2 వ తేదీన ఇక్కడ ప్రారంభమవుతుంది. ఈ సభలు రెండురోజులు జరుగుతాయి.

కాశ్మీరులో భారత సైన్యం: పాక్ ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, జులై 12: కాశ్మీరులో వున్న భారత సైన్యాలకి హెచ్చరిక చేయబడిందంటూ పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చేసిన ఆరోపణలు నిరాధారమయినవిగా భారత దేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి తెలియజేశారు.

అటువంటి ఆరోపణలు పాకిస్థాన్ పాకిస్తాన్ అడ్డుపడడం చేస్తూనే వున్నదని అన్నారు.

నిన్న శ్రీనగర్‌లో ఇదే విధమైన గోష్ఠిలో పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఈ ఆరోపణలు చేసినవ్వారు. అనేక భారత సైనిక దివిజన్లు కాశ్మీరులోని పాకిస్తాన్ సరిహద్దు వైపుకు త్రోసుకు వస్తున్నవని, ప్రధానంగా జమ్ములో సైనిక సంచలనం వార్తలు అందినవని ఆరోపించారు. 72 గంటలలోగా సైనిక చర్యలకు సిద్ధంగా వుండజూపించిందిగా తూర్పు కాశ్మీరులోని వేలాది భారత సైన్యానికి ఉత్తర్వు చేయబడిందని పాకిస్థాన్ సైనికవర్గాలు ఎలా జరగాలో పెద్దపుకి పాకిస్తాన్ సరిహద్దులకు సమీపాన భారత సైన్యం విన్యాసాలు సాగిస్తున్నట్టు సమాచారం అందినదని తెలిపారు. ఆధ్వన కూడా కందకాలు తవ్వుకుంటున్నారని, [illegible] బాగుచేసుకుంటున్నారని ఈ ప్రతినిధి వివరించారు. కాంగ్రెసు నివాసాలు సైన్యం ఆధీనంలో

గంటల పంచాంగం

శ్రీ ఆనంద నం. ఆషాఢ బహుళ అష్టమి 1974 జూలై 13 శనివారం
జూలై అష్టమి వ. 9—06. అభిజి వ. 4—24. వర్జ్యం లే. 12—17 ల 1—55 మ.

1974 జూలై 14 ఆదివారం
బహుళ నవమి వ. 8—54. భరణి వ. 4—17 వర్జ్యం వ. 1—57 ల 3—33 మ.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహా భారతము)

ఆనంద నం. ఆషాఢ బహుళ అష్టమి
శనివారం

ప్రధాన మంత్రి ప్రసంగం

భారతదేశంలో విప్లవకలు జరుగుతున్నాయి, అధికారంలో వున్నవారికి స్వతంత్రంగా అభిప్రాయాల ప్రకటనకు నిషేధం లేదు. ప్రభుత్వాన్ని విమర్శించేవారు మాటలతో నేగాక చేతలలో కూడా ప్రజాస్వామ్యాన్ని బలపరచటం ఏవిధంగా చూసినప్పటికీ సంతోషాన్ని కలిగించదగిన విషయం. అయితే, ఏదేశంలోనైనా అర్థికవ్యవస్థ ఒక మేరవరకు దెబ్బతినిపోయినప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థకూడా దెబ్బతినక తప్పదు. ప్రపంచంలో నియంతృత్వచేత పాలింపబడుతున్న దేశాలన్నీ బాగా అభివృద్ధిచెందటం లేదు. ప్రజాస్వామ్యాన్ని స్వీకరిస్తున్న సమాజాలు మొత్తంమీద వియోగకృత్యాలక్రింద పున్నవాటికన్న నీక్కువ అభివృద్ధిని సాధిస్తున్నాయనవచ్చు. భారతదేశంలో ప్రజలని ప్రస్తుతం అత్యధికంగా పీడిస్తున్నసమస్యద్రవ్యోల్బణసమస్య. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వంవారు తీసుకున్న చర్యలు ఏవైనప్పటికీ ఫలితాలు ఇచ్చేవిగావుండాలి. వారు ఇంతవరకు తీసుకున్న చర్యలు ఏవీ అంతగా ఫలితాలు ఇచ్చినట్లు తోచదు. ప్రధానమంత్రి చెప్పిన మాటలనిబట్టి పన్నులను వసూలు చెయ్యటానికి ప్రభుత్వం మరింత గట్టిగా పనిచేయగలదని ఊహించవచ్చు. వసూలు పెరిగినంత మాత్రాన కలిగే ప్రయోజనం అధికంగావుండదు. ప్రభుత్వం వసూలు చేసిన ధనాన్ని సక్రమంగా వినియోగించటం అవసరం. ప్రజల పేర పెట్టుబడి అవుతూ వచ్చిన ధనం వింత ప్రయోజనకరముగా ఉన్నదో తెలియని రారిసంఖ్య తక్కువ ఉత్పత్తిని పెంచటానికి తరిన ప్రయత్నాలు జరిగేవరకు ద్రవ్యోల్బణాన్ని అధికంచేసే విధానాలు విస్మరింపబడేవరకు ప్రజలు పీడిస్తున్న సమస్యలు కూడ చేమ్మాపుంటారు కాని తొలగిపోవు.

మద్రాస్‌లో నీటిసమస్య మరల తగ్గింపు

మద్రాస్, జులై 11: మద్రాస్‌నగరంలో నీటి సమస్యలు రోజుకు 36 మిలియన్ గాలనుల నుండి 30 మిలియన్ గాలనులకు తగ్గించనున్నారు. నీళ్లు సరఫరాచేయటమే ఇందుకు కారణం.

నీళ్లు సరఫరాచేయటం ఆపివేయడం అంటే సరాసరి 30 మిలియన్ గాలనుల చొప్పున సమస్యలు చేయగలదని ప్రత్యేకోద్యోగి శ్రీ అంబాసే చెప్పారు.

రిజర్వాయిర్లు నిండుగా నిండినట్లయితే 4.71 అడుగులు వుంది. కాగా నీటి మట్టం 18.78 అడుగులు.

విప్లవ రచయితలకు జామీను నిరాకరణ

హైదరాబాద్ జులై 11: ప్రభుత్వాన్ని కూల్చదలచినట్లు కుట్రలు పన్నుతున్నారన్న నేరంపై అరెస్టు చేయబడిన నలుగురు విప్లవ రచయితలు, మరో 8 మందికి జామీను మంజూరు చేయటానికి హైకోర్టుకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. వెంకటేశ్వరరెడ్డి విన్న నిరాకరించారు.

ఈ కేసు ఇంకా విచారణలోనే ఉన్నందున జామీను దరఖాస్తులకు సమాధానం రాలేదని న్యాయమూర్తి అన్నారు.

సి. ఎస్. శాస్త్రి ప్రభృతి అధికారులపై అవినీతి ఆరోపణలు: అసెంబ్లీలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, జులై 12: హైదరాబాద్ నగరం పాలక సంఘం మాజీ ప్రత్యేకాధికారి శ్రీ సి. ఎస్. శాస్త్రి, మాజీకార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ కె. ఎస్. వెంకటాచారి, శ్రీ వెంకయ్య, ప్రత్యేకాధికారి పర్సనల్ అసిస్టెంట్ శ్రీ అమరేంద్ర పై అవినీతి ఆరోపణలు అవినీతి నిరోధకశాఖవారు దర్యాప్తు చేస్తూనా, ఈ ఉద్యోగులపై ప్రత్యేక చేరం పుస్తకాలు నెల్లయినదని పురపాలకశాఖ మంత్రి శ్రీ ఎల్లా సుబ్బారాయుడు లిఖితపూర్వకంగా శాసనసభకు తెలియజేశారు.

శ్రీమతి జె. జ్యోత్స్నాబాయి (తె) ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ నగరపాలక సంస్థలో కొందరు అధికారులపై అవినీతి ఆరోపణల గురించి అవినీతి నిరోధక శాఖ సిబ్బంది దర్యాప్తు చేస్తున్నదని అన్నారు. అయితే అవినీతి ఆరోపణలు చేయబడిన అధికారుల పేర్లు సభవారికి చెప్పడానికి మంత్రి మొదట నిరాకరించడంలో అప్పటికే సభ్యులు అవినీతికి పాల్పడిన వారి పేర్లు ప్రకటించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోపణ కనిపించినప్పుడు పేర్లు ప్రకటించడానికి సందేహించ వలసరంలేదని వారు వాదించారు.

మేము గుడాల గురించి మేము మరుక, పేర్లు ప్రకటించవద్దని సభానాథుడు (ఉపముఖ్యమంత్రి రెడ్డి తీర్పు యిచ్చారుగనుక ఆరోపణలున్న అధికారుల పేర్లను మంత్రి ప్రకటించారు.

అవకతవకలుండు మంత్రి (శ్రీ సుబ్బారాయుడు (పదాన ప్రస్తుతం జనాభాను అవినీతి నిరోధకశాఖ ఆరోపణలు చేయబడిన అధికారులపై ముందు కొన్నిరికార్డులు, ఫైళ్లు, కాగితాలు పుస్తకాలు అవినీతి నిరోధకశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని చెప్పారు.

అవినీతి నిరోధకశాఖలోని ప్రాథమిక చర్యలు, నివేదిక అందిందని, కొన్ని ఆరోపణలు నిర్దిష్టంగా వున్నంతవరకు క్రమబద్ధమైన విచారణ అవసరమని వారు సూచించారని మంత్రి సెలవిచ్చారు. నిర్మాణకమిషనర్ నుండి అవసరమైన అభిప్రాయాలు సేకరించి వారి సమాధానాలు అవినీతి నిరోధక శాఖవారు పరిశీలిస్తారని అయన చెప్పారు.

అంతకుముందు అవినీతి ఆరోపణలు చేయబడిన వారిపేర్లు వెల్లడించడంలో మంత్రి మొండిపట్టుబట్టిందుకు వారిని తప్పించగానికి ప్రభుత్వం పూనుకున్నట్లు కనిపిస్తోందని పర్సు శ్రీ పి. శ్రీనివాస్, సంకా సత్యనారాయణ, ఎ. వి. ఇ. దాస్, శ్రీమతి జ్యోత్స్నాబాయి, పర్యుద్దీన్ ప్రభృతులు ఆరోపించారు.

ప్రధానుల ఆరోపణ కనిపిస్తున్నందున పేర్లు ప్రకటించడంలో పొరపాటేమి శ్రీ సి. సుధీర్ మాహన్ పూర్తిచేశారు.

అధికారులపైన రికార్డులు మొదలైన స్వాధీనం చేసుకున్నందువల్ల పేర్లు ప్రకటించాలని శ్రీ ఎస్. ఎల్లారెడ్డి అన్నారు.

సభలో ఉపప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, శ్రీ సి. ఎస్. శాస్త్రి (పర్యుద్దీన్ ఫిర్యాదులో ప్రత్యేకాధికారిగా వున్నారని చెప్పారు. దర్యాప్తు, దెబ్బ తినకూడదనే ఉద్దేశంతో పేర్లు చెప్పడం సందేహకరమని, అయితే భావించామని శ్రీ సుబ్బారాయుడు తెలిపారు.

నడికుడి - బీబీ నగర్ రైలుమార్గం నిర్మాణం: ఎట్టి అపోహలకు తావు లేదని మంత్రి హామీ

హైదరాబాద్, జులై 12 నడికుడి—బీబీనగర్ రైలుమార్గం నిర్మాణం కొనసాగే విషయంలో ఎట్టి అపోహలకు తావు లేదని రోడ్లు, భవనాలశాఖ మంత్రి శ్రీ నరుమోలు వెంకటరావు నిన్న శాసనసభలో స్పష్టంచేశారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి (మధ్య రైల్వే జనరల్ మేనేజరు హామీలో మేనేజ్మెంట్ పని ప్రకటనను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ రైలుమార్గం గురించి వచ్చిన వార్త ప్రజలను చాలా నిరుత్సాహపరచిందని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి తరపున మంత్రి శ్రీ వెంకటరావు ఒక ప్రకటన చేస్తూ తాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుతో పాటుగా నూర్జాదామని, నడికుడి—బీబీనగర్ రైలు మార్గం నిర్మాణం ఆపుటకు సంకల్పం చేయలేదని తాను ప్రకటించలేదని చెప్పారని మంత్రి వివరించారు.

ఈ రైలుమార్గం ప్రాథమిక పనులు పూర్తిచేయబడినవని మంత్రి తెలియజేశారు. 1974—75 బడ్జెట్‌లో ఈ రైలుమార్గం నిర్మాణానికి 15 లక్షల రూపాయలు, గుంటూరు — మార్కాపూర్ మీటరుగేజ్ బ్రాడ్ గేజ్‌గా మార్చడానికి 23 లక్షల రూపాయలు కేటాయించబడినవని మంత్రి తెలిపారు.

ఈ రైలుమార్గం నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని రైల్వేమంత్రి ప్రాధేయపడుతున్నట్లు నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వత్తిడి తెస్తున్నదని కూడా ఆయన తెలిపారు.

వర్షాలకోసం పంచాక్షరీ జపం

రాజకోట్, జులై 12: వర్షాలు కురుస్తూ ఉన్నట్టి సంతోషిస్తూ బ్రాహ్మణులు లక్షం నమశ్శివాయ" మంత్రజపం ప్రారంభించారు. ఒక్క క్షణమైనా ఆపకుండా 11 రోజులపాటు ఈ జపం సాగిస్తారు.

ఈశ్వరునికి రాముని బహుమానం!

ఈశ్వరనామదేయం గొప్ప మహాపుణ్యక్షేత్రాభివృద్ధి పనులు చేసిన కలెక్టరు మదిలోనుండి మహానగరంలో అర్థశతదినోత్సవం జరుపుకోవడం, ఎంత గొప్పవిషయం?

మదిలోనుండి కెలుకుడిత్రాల కోసం మహా వెంకటగిరిరాజాగారు నిర్మించిన 'సుందరం' థియేటర్లో 50 రోజులు నడచిన ఈ చిత్రాన్ని "సత్యం" థియేటర్లో ఈ శైలజా జరుగడం ఎంత గొప్ప విషయం?

ఈ అర్థశతదినోత్సవ సభకు బహుమతుల ప్రదాతవంతుడు ఏ. పుల్లయ్య అధ్యక్షత వహించడం ఎంతైన సమంజసం.

బహుమతి ప్రదానం మరోసారి మరోసారిలుడు చెయ్యడం యీ సభకు అనిర్వచనీయమైన ఎందుదనాన్ని యిచ్చింది అనడం వుచితం.

ఈశ్వరునికి, రాముని చేతిమీదుగా బహుమతి అందినప్పుడు సభాభవనం కరతాళధ్వనులతో మిన్నుముట్టింది.

ఈశ్వరుడు నాగేశ్వరరావు, రాముడు రామారావు. పినిస్కంబైన్స్ వారి "మంచివారు" చిత్రవిజయంతో రామారావు చేరిమోదుగా నాగేశ్వరరావు బహుమతిని తీసుకొన్నారు.

నక్కం రాజ్యాంగ సంస్కరణలు: భారత్ రక్షణపై దోర్జీ విశ్వాసం

న్యూఢిల్లీ, జులై 12 భారత్‌తో సన్నిహిత సంబంధాన్ని వాంఛిస్తున్నట్లు అనికాలంలో సిక్కిం రాజ్యాంగ అభివృద్ధి చర్యలను భారత్ కల్పించగలదని ఆశిస్తున్నట్లు శ్రీ కాజీ లెన్ దుప్ దోర్జీ చెప్పారు

శ్రీ దోర్జీ, సిక్కిం అసెంబ్లీలోని వారి 32 మంది సహచరులు నిన్న ఉదయం ఢిల్లీనుండి బయలుదేరి వెళ్లారు.

అంతకుముందు ఒక ప్రకటనలో తమ ఢిల్లీ యాత్రా సిక్కిం, భారత ప్రజలమధ్య సంబంధాలు మెరుగుపడుతున్న విషయాన్ని భారత ప్రభుత్వానికి నచ్చజెప్పడమే తమయొక్క తమ సహచరుల యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

"ఆర్థికంగా జాతీయంగా సహాయం చేస్తామని భారత నాయకులు హామీ ఇచ్చినందు కెంతయు కృతజ్ఞులం. శాసన సభ తీర్మానాల ద్వారాను రాజ్యాంగం ద్వారా భారత్‌తో సన్నిహిత సంబంధాలను కోరుకుంటూ సిక్కిం ప్రజలు వ్యక్తం చేసిన అభీష్టాన్ని నెరవేర్చే విషయాన్ని పరిశీలిస్తామని కూడా భారతీయ నాయకులు హామీ ఇచ్చినారు" అని శ్రీ దోర్జీ చెప్పారు.

భారత్‌తో సన్నిహితసంబంధం భారతపార్లమెంటరీ వ్యవస్థలో భాగస్వామ్యం కోర్కెలను నిశితం చేస్తూ సిక్కిం ప్రజల ప్రజాస్వామ్య అభివృద్ధి వాంఛను అది పరికాన్ని అని సిక్కిం నాయకుడు చెప్పారు. భారత్‌కు సన్నిహితంగా వున్నప్పుడే తమ ప్రయోజనాలు, ప్రజాస్వామ్య కోర్కెలు భద్రంగావుండగలవని తాము భావిస్తున్నట్లు చెప్పారు. తమకేదైనా సంబంధిస్తే కనిపించ చెప్పుకునేందుకు చోటు వుండాలనే ఉద్దేశంతో భారత పార్లమెంటరీ వ్యవస్థలో భాగస్వామ్యం కోరుతున్నట్లు శ్రీ దోర్జీ వివరించారు.

ఢిల్లీలో వున్న రెండు రోజులలో శ్రీ కాజీ లెన్‌దుప్ దోర్జీ, వారి సహచరులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని, ఉపరాష్ట్రపతి శ్రీమతి ఇందిరా గాంధిని, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధర్‌లను కలుసుకున్నారు.

అసెంబ్లీ తీర్మానాలలోను, సిక్కిం ప్రభుత్వపత్రం లోను ఉదహరించబడిన భద్రతలను భారత ప్రభుత్వం నిర్వహించవలసిన అవసరతను ఈ నాయకులకు ఎరుక పరచినట్లు ఆయన చెప్పారు. ఎవరినుండి ఎల్లాంటి నష్టాలు లేకుండా తమ ప్రజాస్వామ్య వ్యవస్థ భద్రతంగా వుండి, ప్రజల ఆశయాలు నెరవేరుటకు ఇది ఒక్కటే మార్గమని ఆయన అన్నారు.

ప్రస్తుతానికి శాంతి భద్రతల నిరాటంకత బాధ్యతను భారత ప్రభుత్వమే నిర్వహించాలని కోరుకుంటున్నట్లు, చిక్కులు కల్పించకుండా ఇలా చోగ్యాల్ వున్న సంగతి భారత ప్రభుత్వం గుర్తించి వున్నదని శ్రీ దోర్జీ చెప్పారు

"తొందర పడి బాధం లేదని మానమ్మకం. ప్రజా స్వామ్య దశలోకి వెడుతున్నాం. ఇంకా చోగ్యాలు అక్కడ వుండగా బాధ్యతలన్నింటినీ అప్పగిస్తే వ్యవహారం సరిగా రాదు" అని యన అన్నారు.

ప్రస్తుతానికి ఈ మార్పులో సంతృప్తి చెందినట్లు అడికారం ప్రజలకు వుంటూ, పథకాన్ని వారు ఆమోదించి సంతోషపరచేవారు ఎవరూ వుండరని ఆయన వ్యక్తం చేశారు

సిక్కిం లో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టం అవుటకు పీపుల్స్ క్యూటివ్ సదస్సు ఏర్పడాలని, వారికి అధికారాలు కూడావుండాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. చోగ్యాల్‌కు విదేశీయులుగా వుండేవారు ఇంకా కొంతమంది పోలీసు బలగంలో వున్నారని ఆయన చెప్పారు.

మైకా బోర్డు

హైదరాబాద్, జులై 12: మైకా బోర్డును ఏర్పాటు చేసే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ బోర్డులో చేర్చటానికి తగు వ్యక్తుల పేర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు సమయంలో సూచిస్తుందని పరిశ్రమల శాఖామంత్రి శ్రీ సాగిమూర్తివారాయణరాజు నిన్న రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

సోవియట్ విమానం ప్రమాదం అరుగురి మృతి

కైరో, జులై 11: సోవియట్ నిర్మిత టి. యు 154 విమానం ఈ రాత్రి మాలిపోయి అప్పుడు నలుగురు సోవియట్ నిపుణులు, ఇద్దరు ఈజిప్షియన్ పయిలటు మరణించినట్లు ఈజిప్ట్ అధికార వార్తా సంస్థ తెలియజేసింది.

టి. యు—154 విమానము శిక్షణకోసం ఎగురుతూ వుండగా ప్రమాదం సంభవించిందని ఈజిప్టు జాతీయ విమాన సంస్థ 'ఈజిప్టయిర్' అధికారి ఒకరు చెప్పారు.

అలవాటైన సైనిక విమానాశ్రయం నుండి కూలిపోయిన విమానం సమీపంలో మూడు శవాలు దొరికాయి మిగిలిన వారికోసం అన్వేషిస్తున్నారు.

ఆ అధికారి ఇతర వివరాలు ఇవ్వలేదు. కాని విమానం గూర్చి పరిశీలించడానికి ఆరుగురు సోవియట్ నిపుణులు దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు.

సోవియట్ యూనియన్ నుండి ఈజిప్టు కొనదలచిన 8 టి. యు 154 విమానాలలో ఇది ఒకటి.

మాడూరిసమస్య

నక్కపల్లి కొరత

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

నక్కపల్లి జనాభా 10,000 ఉంటుంది. ఒక ఉన్నత పాఠశాల కూడా ఉంది. మా వూరికి గ్రంథాలయం మాత్రం లేదు.

శీలం రాములు, ఫ్యూన్, అగ్రికల్చరల్ డిపార్టుమెంటు, నక్కపల్లి, యలమంచిలి తాలూకా. విశాఖ జిల్లా.

సుందరకాండ

చూడిజాల పద్మనాభస్వామి

64 వ సర్గ

అయం స హన్తా దౌత్యాత్
తవ జనకాత్మ హేతునా
ఇంయన ఏ విధమైన కలాతక సంతోషంగా చెప్పున్నాడు. అందువల్ల సీతా దర్శన కార్యం నెరవేర్చుకుని మనం వచ్చామని శ్రీరాముడు అనుకోవచ్చు.

తత్ క్షమం నో నస్సాత్తుం
కృతే కార్యే పరంతపాః 14

కృతార్థులమై వచ్చాము కనుక ఇక మన మిక్కడ ఉండడం మంచిది కాదు.

పీత్వా మధు యథా కామం
విశ్రాంతా వనచారిణః
కిం శేషం గమనం తత్ర
సుగ్రీవో యత్ర మే గురుః 15

తనివి తీరా మధుసేవనం అయింది. వనచారులం గదా మనం. ఇక మిగిలిన పని చిన్నాయన గారి దగ్గరకు వెళ్లడమే.

('యత్ర వానరః' అని ఒక పాఠం వున్నది. వానరుడైన సుగ్రీవుడు ఎక్కడ వున్నాడో అక్కడకు వెళ్లడము అని అర్థం— 'వానరుడు' అని సుగ్రీవుణ్ణి అంగదుడు చెప్పడం అవహేళ్యకరంగా ఉంటుంది. 'మేగురుః' నాకు తండ్రివలే పూజ్యుడైన అని అర్థం చెప్పేసారని సముచితంగా ఉంటుందని అని గ్రహించాను.)

సర్వే యథా మాం వక్ష్యంతి
సమేత్య హరిపుంగవాః
తథాస్మి కర్తా కర్తవ్యే
భవద్భిః వరవానరైః 16

మీరందరూ పెద్దలు. మీరు చెప్పినట్లు చెయ్యవలసిన వాడను నేను. ఏ విషయంలోనూ మీకంటే అధికుడను గాని, అధికుడను కాను.

(సశేషం)

దినఫలం

13—7—1974 శనివారం

శక. సం. 1896 ఆషాఢ మాసం 22

* మేషం :— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. చేతి కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.
* వృషభం :— అధిక వ్యయం జరుగుతుంది. ప్రయాణాల్లో క్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.
* మిథునం :— వృత్తిలో అదాయం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.
* కర్కాటకం — అధికారుల వలన ఇరుగు వలసిన వ్యవహారాలుబాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.
* సింహం :— రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో బ్యాతి లభిస్తుంది.
* కన్య :— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.
* తుల :— మీ ఆలోచనలు సరిగా గలవు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
* వృశ్చికం:— ఆకస్మికమైన మంచి పోకు కలుగుతాయి. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు.
* ధనుస్సు :— వృత్తిలో మార్పుతగ్గ కాలాలు లభించ గలవు. విరోధ కాలాన్నే పాటల్లో పాల్గొంటారు.
* మకరం :— మీ కార్య క్రమాలు అడ్డుపడుగా ఉంటాయి. బంధు మిత్రులను కల్పుకొంటారు.
* కుంభం :— వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి.
* మీనం :— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

—మహేష్.

శారదా విపంచి

వ్యాస సంపుటి. సంపాదకులు శ్రీ యస్వీ జోగారావు, డెమ్మీ. 320 పేజీలు. వెల రూ. 10. ప్రాప్తిస్థానం డాక్టర్ ప్రసాదరాయ కులపతి, కార్యదర్శి, రసవలల సహకార సంఘము, గుంటూరు.

దేశం వివిధ రంగాలలో ఎప్పుడు పురోభివృద్ధి పొందుతున్నది. ఆ రంగాలలో సాహిత్యానికికూడా స్థానం ఉన్నది. దాని శక్తి అపూర్వం. అవసరమైనప్పుడు అది విశ్వరూపం ధరించి విప్లవ జ్యోతిని వెలిగించి ప్రచండ వేగంతో ప్రగతిని సాధించిన సంఘటన లెన్నో ఉన్నవి. చురదృష్టవశాత్తు మేమిటంటే—ప్రగతి సాధకులే అయినా ప్రాచ్యపద్ధతివారికీ, నవ్య పద్ధతివారికీ పోట్లు లేకుండా ముఖ్యంగా తెలుగునాట పరస్పర ద్వేషం ప్రబలిపోయింది. ఈ రెండు పద్ధతులు బహుశా సమన్వయించి, సామ్యభావాన్ని నెలకొల్పి భాషాభివృద్ధి సేవ చెయ్యడం ఎంతో అవసరం. ఈ సంకల్పంతోనే సాహితీవిపిన తులు కొందరు ఉత్సాహంతో రచయితల సహకార సంఘాలను స్థాపించి, తగిన వాఙ్మయాన్ని వెలువరించ బూనుకున్నారు. అట్టి సంస్థలలో గుంటూరు రచయితల సహకార సంఘం అగ్రగణ్యమైనది. ఇతరుల సహకారం లేదేది రచయితలు తమ గ్రంథాలను ప్రకటించుకోవడం సాధ్యమైనదని కాదు.

సమస్తులైన డాక్టర్ యస్వీ జోగారావు గారి సంపాదకత్వమున ఈ సంస్థ అమూల్యమైన గ్రంథాలను ప్రకటిస్తున్నది. ఈ 'శారదావిపంచి' ఒక సాహితీ వ్యాస సంపుటి. అప్పుడు "మన సంస్కృతి. మన సాహిత్యముల పరమార్థము క్రమముగా విస్మృతి పాలగుచున్నదని, ఉపరి అవ్రతిష్టకు గురి యగుచున్నదనియు గుర్తించి, ముముక్షులుగా యదాశక్తి తద్విషయమైన ఒక చక్కని గ్రంథము ప్రకటించుట ముఖ్య కర్తవ్యముగా నెంచి" సంపుంవారు ఉన్ని ప్రకటించారు.

ఈ సంపుటిలో పది వ్యాసాలు ఉన్నవి. అవి భారతీయ సంస్కృతి, సంస్కృతాంధ్రాలు, ఆంధ్రసంస్కృతి, ఆంధ్రవాఙ్మయ వ్యక్తిత్వ, ఆదర్శపథనిర్దేశ, చమత్కార వైభవాలుగురించి జానపదకవితాజగత్తునుగురించి, ఆధునికాంధ్ర సాహిత్యంలో అతిరథ మహారథులను గురించి, స్వాతంత్ర్యయుగంలో తెలుగు కవితను గురించి ఉన్నవి. వీటిలో యస్వీ జోగారావుగారు వ్రాసిన అద్యంత వ్యాసాలు ప్రశస్తతమాలు. ఆయన చివరి వ్యాసంలో ప్రాచ్యనవ్యకవితా తత్త్వాన్ని చక్కగా చిత్రించారు. తొలివ్యాసంలో భారతీయ సంస్కృతి స్వరూప, స్వభావాలను, ప్రశస్తిని వివులిక రించారు. మిగిలిన వ్యాసాలు కూడా సామాన్యలకే కాకుండా పండితులకుమ్మా తప్పక పఠించదగినవి. ప్రాచ్యనవ్యరీతులు సమన్వయ రూపాలయిన వ్యాసం సంపుటాలు ఇట్టివి ఎన్నయినా అవసరం.

ఇట్టి ఉత్తమ గ్రంథాన్ని ప్రకటించిన రచయితల సహకారసంఘంవారూ, సంపాదకులు రచన అని సంపాదకులు అంటున్నారు. ఇది యిదివరకు 1917 లో ముద్రితమయింది. కాని ప్రతులు ఇప్పుడు దొరకవు. ఆ ప్రతి ఎక్కువ తప్పులతో నిండి ఉన్నదట. ఈ గ్రంథ పరిష్కర్త శ్రీ రంగాచార్యగారు ముద్రితప్రతినీ, లిఖిత ప్రతులనూ సంపాదించి, పరిష్కరించి శుద్ధప్రతిని తయారు చేయించారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీవారు శ్రీ రంగాచార్యగారి పరిశ్రమను గమనించి ఈ ప్రబంధాన్ని ప్రకటించారు. పరిష్కర్తలు వ్రాసిన విపుల పీఠిక దీని విలువను హెచ్చించు చున్నది. అందులో తెలంగాణాలోని కవులు, గ్రంథాలు, మరింగంటి వారి వంశవృక్షం, ఆ వంశంలోని కవులు, తన నలు, సింగరాచార్యుల రచనలు, నరసరాజ నందన చరిత్ర ముద్రితాముద్రిత ప్రతులు, గ్రంథ వైశిష్ట్యం, నిరోష్ఠ్యరచనా పద్ధతి, సంస్కృతాంధ్రాల్లో నిరోష్ఠ్య రచనలు ఈ ప్రబంధంలోని నిరోష్ఠ్య నియమం, అనువాద పద్ధతి (?) కొన్నిముఖ్యపదాలు, అర్థాలు, రూఢి పదాల మార్పు ముఖ్యగా విషయాలు చర్చింపబడినవి. అవి కొంత పరిశీలింప దగినవి.

ఇట్టి నియమాలు గల ప్రబంధాలు కవుల పాండిత్య ప్రదర్శనకు రంగస్థలాలు మాత్రమే. కావ్య పరమ ప్రయోజనమైన రసపోషణ గురించిన ఆలోచన కవులకు ఉండడం దుర్లభం! అయినా ప్రాచీన కవుల పాండిత్యాన్ని గ్రహించడానికి ఇది ఉపయోగిస్తాయి.

—'ఆంగీరస'.

దశరథరాజనందనచరిత్ర

(నిరోష్ఠ్య రామాయణము)

మరింగంటి సింగరాచార్య ప్రణీతము. డెమ్మీ సైజు 71+203 పేజీలు. వెల 4 రూ. ప్రకాశకులు—ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమి, కళాభవన్, హైదరాబాదు—4.

తెలంగాణాలో పేరుపొందిన నిర్వృత్తాని కుటుంబములో మరింగంటివారిది సుప్రసిద్ధము. వారిలో సింగరాచార్యులుగారు బహుగ్రంథకర్త. ప్రతిభాశాలియైన ఆయన నుపోకపై తను తొమ్మిదవ యేటనుండియు గ్రంథరచనకు ప్రారంభించి 20 ఏండ్లు పట్టు వరకి పదిహేనుంటికి పైగా రచనలు సాగించినట్లు, అవికాక ఇరవై నిరోష్ఠ్య కృతులను రచించినట్లు తెలుస్తున్నది. నిరోష్ఠ్య గ్రంథాలే కాకుండా ద్వ్యర్థికావ్యం, చతుర్థర్థ కావ్యం కూడా ఈయన రచనలలో ఉన్నవి.

దశరథరాజనందన చరిత్ర అయిదాశ్వాస నిరోష్ఠ్య ప్రబంధం. ఇందులో రామాయణ కథ సంగ్రహంగా చెప్పబడింది. నిరోష్ఠ్యమంటే పవర్గాక్షరా లయిన ఏపదములు—లు లేని పదాల కూర్పున్నమాట. ఇట్టి రచన మలబ సాధ్యం కాదు.

తెలుగు సాహిత్యంలో ఇది [illegible]

పుస్తకములు

శ్రీ రఘుపేంద్ర మాసిక పారాయణిక పత్రిక
సంపుట వార్షిక
(Year Plan & Monthwar Plan)
1, 2, 3, 4, 5, 6, 7 రూపాయలు 1 కి రు. 2—00
5, 6, 7 రూపాయలు 1 కి రు. 3—00.
3, 4, 5, 6, 7 రూపాయలు 1 కి
1 వర్ష శ్రీ రఘుపేంద్రవాణులు 0.55,
పి. వర్ష. శ్రీరాఘవేంద్ర వాణులు 1.00
శ్రీ రాఘవేంద్ర మఠం, మంగళూరు, మైసూరు 1.
8—6—74. మేనేజర్ రఘుపేంద్రవాణి.

పాలసీ పోయినది

ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా,
మచిలీపట్నం డివిజన్ ఆఫీసు.

శ్రీ పేరాల రాధాకృష్ణ మాజీ లారీ చేయబడిన నం. 36829001 రు. పాలసీపోయినట్లు నోటీసు బుచ్చినందున ఈ తేదీనుండి ఒక నెలలోగా మాకు ఎట్టి ఆక్షేపణలు లేనిచో డూప్లికేటు పాలసీ లారీ చేయగలము.

సంతకం: ఎస్. [illegible]
8—6—74. డివిజనల్ మేనేజర్.

తమిళనాడు రాఫిల్ 67 వ డ్రా ఫలితాలు

డ్రా తేది: 11—7—1974 డ్రా స్థలం: రాజాజీ హాల్

LI పదుసర్రమము
మొదటి బహుమతి: రు. ఒక లక్ష
715574
రెండు కన్సోలేషన్ బహుమతులు
మొదటి బహుమతి గెలుపొందిన నెంబర్లకు ముందు మరియు వెనుక నెంబర్లు గల వారికి
ఒకటికి రు. చొప్పున
715573 715575
రెండవ బహుమతులు రెండు
ఒకటికి రు. పదివేలు
133366 756664
నాలుగు కన్సోలేషన్ బహుమతులు
రెండవ బహుమతి గెలుపొందిన నెంబర్లకు ముందు మరియు వెనుక నెంబర్లు గల వారికి
ఒకటికి రు. పదువందలు
133365 133367
756633 756635
మూడవ బహుమతులు ఇరువదిమంది
ఒకటికి రు. చొప్పున
012176 050390 166132
209183 324547 334494
400672 406986 421384
487739 532935 533449
536847 544584 565080
570772 612121 646003
651575 727501 769333
815536 900736 903651
928809
నాలుగవ బహుమతులు వంద
ఒకటికి రు. ఐదువందలు
